# ఓటు వేసేందుకు బారులుతీరిన జనం


యాడారంలో గ్రామస్తులతో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్


బీర్కూర్‌లో పోలింగ్ కేంద్రాన్ని సందర్శిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి


బొప్పాస్ పల్లి తండాలో ఓటు వేసేందుకు తరలివచ్చిన మహిళలు


పోచారం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, నవంబర్ 30 : జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గాల్లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు. ఓటు వేసేందుకు వచ్చే దివ్యాంగుల కోసం వీల్ చైర్లు, పోలింగ్ కేంద్రానికి ఒకటి చొప్పున ఆటోను అందుబాటులో ఉంచారు. ఈ సారి కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత ఉత్సాహంగా తమ పోలింగ్ బూత్‌కు వెళ్లి క్యూలో నిలబడి వినియోగించుకున్నారు. పోలింగ్ బూత్ ఆవరణలో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ఫొటోలు దిగారు. పోలింగ్ కేంద్రం వద్ద ఆరోగ్య శిబిరాన్ని సైతం ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

కామారెడ్డితోపాటు రాజంపేట్, బీబీపేట్, కామారెడ్డి రూరల్, మాచారెడ్డి, భిక్కనూరు, బాన్సువాడ, బాన్సువాడ రూరల్, నస్రుల్లాబాద్, బాన్సువాడ పట్టణంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. బాన్సువాడలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎక్కడ కూడా ఓటర్లకు ఇబ్బందులు కలుగకుండా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, బాన్సువాడ ఆర్డీవో భుజంగరావు చర్యలు చేపట్టారు. బాన్సువాడ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా డీఎస్పీ జగన్నాథ్‌రెడ్డి చర్యలు చేపట్టారు. సాయంత్రం పోలింగ్ స్టేషన్లలో ప్రిసైడింగ్ అధికారులు, ఆయా పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఈవీఎంలను సీజ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన స్పీకర్**

బాన్సువాడతోపాటు బీర్కూర్, నస్రుల్లాబాద్ తదితర మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి సందర్శించారు, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు వసతులు, ఈవీఎంలను ఆయన పరిశీలించారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి పోలింగ్ కేంద్రాల వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిశారు. పోలింగ్ వివరాలను తెలుసుకున్నారు.

**కామారెడ్డి నియోజకవర్గంలో 68.94 శాతం నమోదు**

కామారెడ్డి, నవంబర్ 30 : కామారెడ్డి నియోజకవర్గంలో 68.94 శాతం పోలింగ్ నమోదైంది. కామారెడ్డి నియోజకవర్గంలో 266 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. ఇందులో కామారెడ్డి పట్టణంలో 87 పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. నియోజకవర్గంలో 2,52,460 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,22,019, స్త్రీలు 1,30,417, ఇతరులు 24 మంది ఉన్నారు. 18 సంవత్సరాల యువకుల నుంచి 98 సంవత్సరాల వరకు వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురువారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తన ఓటు హక్కును జిల్లా పరిషత్ కార్యాలయంలోని పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎస్పీ సింధూశర్మ అశోక్‌నగర్‌లోని పంచాయతీరాజ్ కార్యాలయంలో, అదనపు కలెక్టర్ చంద్రమోహన్ డ్రైవర్స్ కాలనీలోని పోలింగ్ బూత్‌లో, మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి బాలుర వసతి గృహంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. కామారెడ్డి పట్టణంలోని డిప్యూటీ డీఈవో కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**బాన్సువాడ నియోజక్వర్గంలో..**

బాన్సువాడ, నవంబర్ 30 : బాన్సువాడ నియోజకవర్గంలో లక్షా 95 వేల 191 ఓట్లు ఉన్నాయి. వారిలో మహిళలు లక్షా ఒక వెయ్యి 795 మంది ఉండగా, 93 వేల 338 మంది పురుషులు ఉన్నారు. ట్రాన్స్‌జెంబర్లు 8 మంది ఉన్నారు. 258 పోలింగ్ బూత్ లలో ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసే సమయానికి 81.26 శాతం పోలింగ్ నమోదైంది.


గుండారంలో ఓటు వేసేందుకు భారీగా తరలి వచ్చిన గ్రామస్తులు


మాచారెడ్డిలో బారులు తీరిన ఓటర్లు


బోర్లం క్యాంపులో మొదటి సారిగా ఓటు హక్కును వినియోగించుకున్న యువకులు



ఓటు హక్కును వినియోగించుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జాహ్నవి, ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి


దోమకొండలో..


మాందాపూర్‌లో దివ్యాంగులు, వృద్ధులను తరలించేందుకు ఏర్పాటు చేసిన ఆటో



కామారెడ్డిలో ఓటు వేసిన అనంతరం ఫొటో దిగుతున్న ఓటర్లు


కామారెడ్డిలో ఓటు వేసేందుకు వచ్చిన ట్రాన్స్‌జెండర్లు


భిక్కనూరు మండలం బస్వాపూర్‌లో..


రాజంపేటలో..


బాన్సువాడ పట్టణంలో..


కార్యకర్తలతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న డీసీసీబీ చైర్మన్ భాస్కర్